నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
4PM
www.suryaa.com
సోమవారం
18-08-2025
పేజీలు: 02




రామంతాపూర్ లో శ్రీకృష్ణాష్టమి
## వేడుకలలో విషాదం...
### ఐదుగురు మృతి


శ్రీకృష్ణాష్టమి వేడుకలలో భాగంగా రథాన్ని లాగుతుండగా కరెంట్ షాక్ తగిలి ఐదుగురు మృతి చెందారు. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఉప్పల్ మండలం రామంతాపూర్ లో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _గోఖల్ నగర్ లో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శోభాయాత్ర చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం ఆగిపోవడంతో యువకులు రథాన్ని లాగుకుంటూ తీసుకెళ్లారు. శోభాయాత్ర ముగింపు దశలో రథానికి విద్యుత్ తీగలు తగలడంతో తొమ్మిది మందికి షాక్ కొట్టి దూరంగా పడిపోయారు. వెంటనే వారిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతి చెందారని పరీక్షించిన వైద్యులు తెలిపారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. నలుగురి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్టు సమాచారం. మృతులు రాజేంద్రరెడ్డి(45), కృష్ణ యాదవ్(21), రుద్రవికాస్(39), శ్రీకాంత్ రెడ్డి(39),సురేశ్ యాదవ్(34)గా గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి మృతదేహాలను గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గన్ మెన్ ఉన్నట్టు సమాచారం.



## ఇదొక చెత్త సర్కారు!

రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్తకుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానాలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం "ఆర్ఆర్ ట్యాక్స్" వసూళ్లలో బిజీగా ఉన్నారు!







# పర్యాటకులకు గుడ్‌న్యూస్..
# నాగార్జునసాగర్ 22 గేట్లు ఓపెన్

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం పోటెత్తుతోంది. ప్రాజెక్టులోకి భారీగా వస్తున్న వరదను నియంత్రించడానికి అధికారులు 22 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ఈ దృశ్యం పర్యాటకులకు కనువిందు చేస్తోంది. సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 587 అడుగుల నీటిమట్టం నమోదైంది. అలాగే, ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 305 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రాజెక్టులోకి 1.98 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా.. 2.13 లక్షల క్యూసెక్కుల ఔట్‌ఫ్లో నమోదవుతోంది. సాగర్ స్పిల్‌వే ద్వారా 1.71 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నాగార్జున సాగర్ గేట్లు ఎత్తివేయడంతో ఆ దృశ్యాన్ని చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తున్నారు. జలకళతో నిండిన సాగర్ అందాలను, ఉరకలేస్తున్న వరద నీటిని చూసి ఆనందించడానికి ఇది సరైన సమయం. ఈ అద్భుతమైన దృశ్యం పర్యాటకులకు మరపురాని అనుభూతిని ఇస్తుంది. అధికారులు, పోలీసులు పర్యాటకుల భద్రతను పర్యవేక్షిస్తున్నారు. వర్షాలు కొనసాగుతున్నందున, సందర్శకులు జాగ్రత్తగా ఉండాలని, నిబంధనలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు. తెలంగాణలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ ప్రజల సహాయార్థం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర స్థాయిలో ఒక ఫ్లడ్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. వర్షాల వల్ల రోడ్లు, ఇతర ఇంజినీరింగ్ మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలు తలెత్తితే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించేందుకు పంచాయతీరాజ్ శాఖ 040-3517-4352 అనే టోల్-ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ నంబర్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి ఉంటుంది. వర్షాల కారణంగా ఎక్కడైనా రోడ్లు దెబ్బతిన్నా.. కల్వర్టులు కూలినా.. లేదా రోడ్లపై గండ్లు పడినా ప్రజలు ఈ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చు. రాష్ట్ర స్థాయి కంట్రోల్ రూమ్‌తో పాటు, ప్రతి సర్కిల్ రేంజ్‌లో ఉన్న సూపరింటెండెంట్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయాల్లో కూడా కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ చర్యల ద్వారా క్షేత్రస్థాయిలో సమస్యలను త్వరితగతిన పరిష్కరించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ప్రజలు సమస్యలను వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రజా రవాణాకు అంతరాయం కలగకుండా చూడవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ కంట్రోల్ రూమ్‌లు 24 గంటలు పనిచేసి ప్రజలకు సహాయపడతాయి.

## మేఘా శెట్టి హాట్ లుక్స్

జోధ్‌జోధీలీ సీరియల్ ద్వారా పాపులారిటీ సంపాదించుకున్న నటి "మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మామూలుగా లేదు. అందం తో , కొత్త కొత్త ఫోటోషూట్స్ తో కుర్రకారును హోరెత్తిస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫొటోస్ చుస్తే మీరు ఈ అందగత్తేకుపడిపోతారు. "మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మామూలుగా లేదు. ఫ్యాన్ బేస్ కూడా నెక్ట్ లెవల్. జోధ్‌జోధీలీ సీరియల్ ద్వారా పాపులారిటీ సంపాదించుకున్న నటి సోషల్ మీడియాలో తనదైన అందం తో , కొత్త కొత్త ఫోటోషూట్స్ తో కుర్రకారును హోరెత్తిస్తుంది. తాజాగా షేర్ చేసిన ఫొటోస్ చుస్తే మీరు ఈ అందగత్తేకుపడి పోతారు."మేఘా శెట్టి" ఈ పేరు ఇక్కడ వినిపించడం తక్కువే కానీ కన్నడలో మాత్రం ఈ ముద్దుగుమ్మ హవా మామూలుగా లేదు.






## 'హలగలి' చరిత్రలో ఒక అధ్యాయం

హీరో డాలీ ధనంజయ, సప్తమి గౌడ ప్రధాన పాత్రల్లో సుకేష్ నాయక్ దర్శకత్వంలో యార్లగడ్డ లక్ష్మీశ్రీనివాస్ సమర్పణలో కళ్యాణ్ చక్రవర్తి ధూళిపాళ్ల నిర్మిస్తున్న హిస్టారికల్ ప్రాజెక్ట్ 'హలగలి'. ఈ చిత్రం రెండు భాగాలుగా తెరకెక్కుతోంది. కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీలో చిత్రీకరిస్తున్నారు. గ్రాండ్‌గా జరిగిన ప్రెస్ మీట్‌లో ఈ సినిమా గ్లింప్స్‌ని లాంచ్ చేశారు మేకర్స్. ప్రెస్ మీట్‌లో హీరో డాలీ ధనంజయ మాట్లాడుతూ.. 'హలగలి అన్ టోల్ స్టోరీ. ఈ సినిమాలో పార్ట్ కావడం గర్వంగా భావిస్తున్నాను. నిర్మాత కళ్యాణ్, డైరెక్టర్ సుకేష్ చాలా ప్యాషన్‌తో ఈ ప్రాజెక్టుని రూపొందిస్తున్నారు. ఈ గ్లింప్స్ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది' అని అన్నారు.

జూనియర్ ఎన్టీఆర్‌పై టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు..
## సీఎం చంద్రబాబు మాస్ వార్నింగ్

NTR నటించిన వార్-2 సినిమా టీడీపీ వర్గీయులెవరూ చూడొద్దంటూ.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ బెదిరించారనే ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. TDPకి దూరంగా ఉంటున్న NTR సినిమాని ఎందుకు చూడాలని దగ్గుపాటి ప్రసాద్ ప్రశ్నిస్తున్నట్లు ఉన్న ఓ ఆడియో వైరల్ కాగా.. అనంతపురంలోని ఆయన క్యాంప్ ఆఫీస్ ముందు ఎన్టీఆర్ ఫ్యాన్స్ ధర్నాకు దిగారు. సోషల్ మీడియాలో లీకైన ఆడియోలో ఆయన గళం, మాటలు పోలి ఉండడంతో అభిమానుల్లో తీవ్ర ఆగ్రహం వెల్లువెత్తింది. "లోకేశ్ పేరు వస్తే సినిమా ప్రదర్శించవద్దు" అన్న హెచ్చరిక జూనియర్ అభిమానుల్లో ఆగ్రహానికి దారితీసింది. ఎన్టీఆర్‌కు దగ్గుపాటి ప్రసాద్ క్షమాపణ చెప్పాలని అభిమానులు. డిమాండ్ చేస్తున్నారు. ఇక.. అనంతపురంలో మొదలైన కాక.. ఏపీలోని పలు జిల్లాలకు పాకింది. అన్ని ప్రాంతాల్లో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆందోళనకు దిగారు. కాగా.. ఎమ్మెల్యే వ్యాఖ్యలు తెలుగుదేశం పార్టీలో కూడా కలకలం రేపాయి.. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు రియాక్ట్ అయ్యారు. నేతల నిర్లక్ష్య వ్యాఖ్యలు పార్టీ ప్రతిష్టను దెబ్బతీసేలా మారుతున్నాయని సీఎం ఈ వ్యవహారంపై కామెంట్ చేశారు. జరిగిన పరిణామంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, అహంకారాలు, వర్గపోరాటాలు పార్టీకి మాత్రమే కాదు ప్రజలకు కూడా నష్టం చేస్తాయని స్పష్టం చేశారు.



### నివేదిక కోరిన చంద్రబాబు

అనంతపురం, ఆముదాలవలస, గుంటూరు ఈస్ట్ ఘటనలపై పార్టీ రాష్ట్ర నాయకత్వం నుంచి నివేదిక కోరినట్టు సమాచారం. ఎమ్మెల్యేలు వ్యక్తిగత వ్యాఖ్యలు, చర్యలు పార్టీకి చెడ్డపేరు తెస్తే ఇకపై మన్నించేది లేదని చంద్రబాబు స్పష్టం చేసినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.




డీఎంకేకు చెక్ పెట్టేందుకు
## బీజేపీ సరికొత్త వ్యూహం


కౌన్ బనేగా నెక్ట్స్ ఉపరాష్ట్రపతి అనే డైలమాకు తనదైన స్టయిల్‌లో ఫుల్‌స్టాప్ పెట్టింది మోదీ మంత్రాంగం. అన్ని కోణాల్లో ఆలోచించి, అన్ని సామాజిక సమీకరణాల్ని వర్కవుట్ చేసి కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ పేరును ఖరారు చేసింది. ఇదే గ్యాప్‌లో పొలిటికల్ ఈక్వేషన్లను బేరీజు వేసుకుని తన్ను తాను శాటిస్‌ఫై చేసుకుంది. ఇందుకోసం బీజేపీ అమలుచేసిన ప్లాన్ ఏంటంటే 'ఆపరేషన్ కొంగునాడు!' అనారోగ్య కారణాల వల్ల తప్పకుంటున్నా అంటూ సడన్‌గా కుర్చీ దిగి ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా సమర్పించిన జగదీప్ ధన్‌ఖడ్.. దేశవ్యాప్తంగా ఒక పొలిటికల్ సెన్సేషన్‌కి తావిచ్చారు. తప్పకున్నారా, తప్పించారా అనే చర్చ ఒకవైపు, ఆయనతో ఖాళీ ఐన వైస్‌ప్రెసిడెంట్ పోస్టును ఎవరితో భర్తీ చేస్తారు అనే చర్చ మరోవైపు రాజకీయ రచ్చను రేపింది. ఆదివారం ప్రధాని మోదీతో పాటు పార్టీ అగ్రనేతలు నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్న బీజేపీ పార్లమెంటరీ బోర్డ్ సమావేశం ఓ నిర్ణయం తీసుకుని, ఈ చర్చను మరో మలుపు తిప్పేసింది. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపికపై సుదీర్ఘంగా చర్చించిన నేతలు తమిళ బీజేపీ సీనియర్ నేత సీపీ రాధాకృష్ణన్ పేరును ఫైనల్ చేశారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM




# రావు బహదూర్ టీజర్ అదిరింది

టాలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఎన్నో సినిమాలలో వైవిధ్యమైన పాత్రలు పోషించి మెప్పించార . బ్లఫ్ మాస్టర్ సినిమా తర్వాత ఆయన నటనకు చాలామంది ఫిదా అయ్యారు. ఇటీవల జీబ్రా చిత్రంతో ఆకట్టుకున్న సత్యదేవ్ ఇప్పుడు రావు బహదూర్ అనే చిత్రంతో మరింత వినోదం పంచబోతున్నాడు. ఆయన నుంచి ఇంకా ఎక్కువ ఆశిస్తున్న వారికి ఈ మూవీ సమాధానం చెప్పేల కనిపిస్తుంది. "రావు బహదూర్" అనే టైటిల్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో సత్యదేవ్ పూర్తిగా భిన్నమైన లుక్‌లో కనిపించాడు. ఇటీవల విడుదలైన పోస్టర్‌ని చూసి ఇది ఫాంటసీ డ్రామా కానుందా? అనే ఆసక్తి కలుగుతుంది. ఈ చిత్రాన్ని కేరాఫ్ కంచరపాలెం దర్శకుడు వెంకటేష్ మహా తెరకెక్కిస్తున్నారు."అనుమానం పెనుభూతం" అనే లైన్‌ను హైలైట్ చేస్తున్న నేపథ్యంలో ఇందులో ఊహించని ట్విస్ట్‌లు ఉంటాయని అర్థమవుతుంది.తాజాగా మూవీ టీజర్ రాజమౌళి చేతుల మీదుగా విడుదల చేశారు. టీజర్.. నాకు అనుమానం అనే భూతం పట్టిందనే ఆసక్తికర డైలాగ్‌తో ప్రారంభమైంది. సన్నివేశాలు ఇంట్రెస్టింగ్‌గా ఉన్నాయి. సైకలాజికల్ డ్రామాగా దీనిని తీర్చి దిద్దినట్టు టీజర్ చూస్తుంటే తెలుస్తుంది. వచ్చే సమ్మర్‌కి చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు.









# గిల్, బుమ్రాలకు చోటు

వచ్చే నెలలో ఆసియా కప్ టి20 మెగా టోర్నీకి తెరలేవనుంది. ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ కోసం భారత జట్టును త్వరలోనే ప్రకటించనున్నట్టు తెలుస్తోంది. ఈ టోర్నీలో జస్ప్రీత్ బుమ్రా ఆడతాడా, టెస్ట్ క్రికెట్లో కెప్టెన్‌గా తన సామర్థ్యాన్ని నిరూపించుకున్న శుభ్మన్ గిల్‌కు టి20 జట్టులో మళ్లీ అవకాశం లభిస్తుందా సందేహాలు ఉన్నాయి. అలాగే కొన్ని నెలలుగా క్రికెట్‌కు దూరంగా ఉన్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవిచంద్రన్ అశ్విన్ వంటిసీనియర్ ఆటగాళ్లు లేకుండానే భారత జట్టు బరిలోకిదిగనుంది. అయితే నేపథ్యంలో మాజీ స్టార్ ఆటగాడు మహ్మద్ కైఫ్ ఆసియా కప్‌లో ఆడబోయే తన జట్టును ప్రకటించాడు. జట్టులో శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ ఇద్దరిలో ఒకరికిమాత్రమే చోటు దక్కుతుందని మహ్మద్ కైఫ్ అభిప్రాయపడ్డాడు. ఇంగ్లండ్ జట్టుతో జరిగిన సిరీస్‌లో గిల్ అద్భుతంగా రాణించి 754 పరుగులు చేశాడు. అంతేకాకుండా ఐపిఎల్‌లో కూడా అతను నిలకడగా రాణించాడు. ఈ ప్రదర్శనను బట్టిశుభ్మన్ గిల్ ఆసియా కప్ జట్టులో తప్పకుండా ఉండాలని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు కైఫ్ చెప్పాడు. ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండక పోయినా, జట్టులో ఒక బ్యాకప్ ఓపెనర్‌గా అతను ఉండటం అవసరం. ఒకవేళ ఏ ఓపెనర్‌కు గాయమైతే.. శుభ్మన్ గిల్ ప్రత్యామ్నాయంగా సిద్ధంగా ఉంటాడు.

# నిజాంసాగర్ గేట్లు ఎత్తివేత



నిజాం సాగర్ జలాశయానికి భారీ వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో నిజాం సాగర్ ఏడు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. ఆదివారం అర్ధ రాత్రి ఒంటి గంట ప్రాంతంలో జుక్కల్ ఎమ్మెల్యే కెప్టెన్ లక్ష్మి కాంత రావు చేతుల మీదుగా ఓకే గేట్ ఎత్తారు. అంతకు ముందు జోరువానలోనే ప్రాజెక్టు వద్ద గంగమ్మ పూజలు చేశారు. కానీ ఎగవ నుంచి వరద నీరి భారీగా వస్తుండడంతో సోమవారం ఉదయం మరో ఏడు గేట్ల ద్వారా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేశారు. ప్రాజెక్టు పూర్తీ స్థాయి నీటిమట్టం కు చేరుకోవడంతో అప్రమత్తం అయినా అధికారులు దిగువన నది ప్రవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.



## జలదిగ్భంధంలో ఏడుపాయల
# భవానీ ఆలయం

భారీ వర్షాల కారణంగా మెదక్ జిల్లాలోని ఏడుపాయల దుర్గా భవానీ ఆలయాన్ని మంజీరా నది చుట్టుముట్టింది. వరద ప్రభావంతో ఐదో రోజు కూడా ఏడుపాయల ఆలయాన్ని మూసివేశారు. దీంతో రాజగోపురం వద్దనున్న ఉత్సవ విగ్రహానికి పూజలు చేస్తున్నారు. ఎగువన సింగూరు ప్రాజెక్టు ఐదు గేట్లు ఎత్తడంతో ఆలయం వద్ద మంజీరా నది ఉద్ధృతి పెరిగింది. మంజీరా జలాలు గర్భగుడిలోకి ప్రవేశించి అమ్మవారి పాదాలను తాకుతున్నాయి.

# మోదీ - షాలకు ఈసీ సాయం చేస్తోందన్న రాహుల్ గాంధీ



ఎన్నికల సంఘాన్ని ఏమీ అనడానికి, ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలులేకుండా కేంద్రం 2023లో ఓ చట్టాన్ని తీసుకువచ్చిందని, ప్రధాని మోదీ, అమిత్ షాలకు ఈసీ సహాయం చేస్తోందనే ఇలా చేసిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలపై ప్రతిపక్షాల ఆరోపణలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించిన అనంతరం రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు.బిహార్‌లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియపై ఆయన ఆరోపణలు చేశారు. బిహార్‌లో ఓట్ల చోరీకి ఇది ఒక మార్గం కావచ్చని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు ఎన్నికల సంఘం సహాయం చేస్తోందని విమర్శించారు. బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' తొలిరోజు ముగింపు సభలో రాహుల్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల సంఘం మీడియా సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. 2023లో కేంద్రం ఓ చట్టం తీసుకొచ్చింది. దాంతో, ఎన్నికల కమిషనర్లపై కేసులు పెట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. అందుకే మోదీ, షాలకు ఈసీ సహకరిస్తోందని, ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సీసీ టీవీ ఫుటేజీ విషయంలో ప్రభుత్వం చట్టాన్ని ఎందుకు మార్చిందని ఆయన ప్రశ్నించారు. "ఒక వ్యక్తి - ఒక ఓటు" సూత్రాన్ని కాపాడేందుకు తాము పోరాటం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.రాహుల్ గాంధీ ఆరోపణలను ఎన్నికల సంఘం ఖండించింది. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ "ఈసీకి ఎలాంటి పక్షపాతాలు లేవు. అన్ని పార్టీలను సమానంగా చూస్తాం. ఓట్ల చోరీ అని అనవసర అనుమానాలు లేవనెత్తడాన్ని ఖండిస్తున్నాం. రాజ్యాంగ సంస్థలను అవమానించకూడదు. రాహుల్ గాంధీ వారం రోజుల్లోగా అఫిడవిట్ సమర్పించాలి. లేనిపక్షంలో ఆయన ఆరోపణలను నిరాధారమైనవిగా పరిగణిస్తాం." అని స్పష్టం చేశారు.



# పాలక్ తివారీ హాట్ లుక్స్

శ్వేతా తివారీ నట వారసురాలిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన పాలక్ తివారీ ఆ తర్వాత తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పాలక్ కు సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. అమ్మడు ఏం షేర్ చేసినా అది క్షణాల్లో నెట్టింట వైరల్ అవుతూ ఉంటుంది. తన ఫాలోవర్లకు రెగ్యులర్ గా గ్లామర్ ట్రీట్ ఇచ్చే పాలక్ తివారీ తాజాగా మరోసారి బికినీ ట్రీట్ ఇచ్చింది. గులాబీ కలర్ క్రోచెట్ ఓవర్‌లే టాప్ దానికి మ్యాచింగ్ మినీ స్కర్ట్ ధరించి బీచ్ సైడ్ నిలబడి ప్రకృతి అందాలను డామినేట్ చేస్తూ కనిపించగా, ఆ ఫోటోలకు నెటిజన్లు లైకుల వర్షం కురిపిస్తున్నారు.



# డైమండ్ లీగ్ ఫైనల్‌కు అర్హత సాధించిన నీరజ్ చోప్రా

భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా డైమండ్ లీగ్ 2025 ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఫైనల్ ఈ నెల ఆగస్టు 27, 28 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని జ్యూరిచ్‌లో జరుగుతుంది. డిఫెండింగ్ ప్రపంచ ఛాంపియన్ నీరజ్ ఈ నెల 16న పోలాండ్‌లో జరిగిన సిలేసియా డైమండ్ లీగ్ మీట్‌లో పాల్గొనలేదు. ఆగస్టు 22న బ్రస్సెల్స్‌లో జరగనున్న తదుపరి డైమండ్ లీగ్‌లోనూ పాల్గొనడం లేదు. అయితే, బ్రస్సెల్స్‌లో పాల్గొంటాడా? అన్నది ఇంకా తెలియలేదు. ఎందుకంటే సైలేసియా స్టేస్ తర్వాత విడుదల చేసిన తాజా స్కోర్ ప్రకారం నీరజ్ డైమండ్ లీగ్‌లో చోటు సంపాదించాడు. నీరజ్ రెండు డైమండ్ లీగ్ మీట్లలో పాల్గొనగా.. 15 పాయింట్లతో మూడోస్థానంలో ఉన్నాడు.

# అర్జున్ చక్రవర్తి విన్యాసాలు

విజయ రామరాజు టైటిల్‌రోల్ చేసిన స్పోర్ట్స్ డ్రామా 'అర్జున్ చక్రవర్తి'. విక్రాంత్ రుద్ర దర్శకుడు. శ్రీని గుబ్బల నిర్మాత. విడుదలకు ముందే 46 అంతర్జాతీయ అవార్డులను గెలుచుకున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలకు మంచి స్పందన లభిస్తున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఆదివారం 'అర్జున్ చక్రవర్తి' యాంథమ్‌ని మేకర్స్ విడుదల చేశారు. విక్రాంత్ రుద్రా రాసిన ఈ పాటను విఘ్నేష్ భాస్కరన్ స్వరపరిచారు. దీపక్ బ్లూ, బృథ్వీవ్ సత్యకుమార్, విఘ్నేష్ పాయ్ కలిసి ఆలపించారు. విజయరామరాజు ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అవుతున్న విజువల్స్, వండర్‌ఫుల్ లొకేషన్స్ ఈ పాటలో చూడొచ్చు. హర్షరోషన్, అజయ్, అజయ్‌ఘోష్, దయానంద్‌రెడ్డి కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: జగదీష్ చీకాటి.

